ఊరూవాడా.. త్రివర్ణ శోభితం

- అంబరాన్నంటిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ సంబురాలు
- ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు, ఇంటింటా జాతీయ జెండా ఆవిష్కరణలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు
- మిఠాయిలు పంపిణీ

78వ స్వాతంత్ర్య వేడుకలను గురువారం ఎల్బీ నగర్, మహేశ్వరం, మలక్‌పేట నియోజకవర్గాల్లో ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పీ. సబితాఇంద్రారెడ్డి, మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పలుచోట్ల జాతీయజెండాను ఆవిష్కరించి మాట్లాడారు. మహనీయుల త్యాగాలను కొనియాడారు. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

త్యాగధనుల ఆశయాలను సాధించాలి

- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట,ఆగస్టు 15 : దేశ స్వాతంత్రం కోసం పోరాడిన త్యాగధనుల ఆశయాలను కొనసాగించాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పీ. సబితాఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను అర్పించారని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట : విద్యార్థులకు చాక్లెట్లు పంచుతున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

జిల్లెలగూడ క్యాంపు కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

మలక్‌పేటలోని దివ్యాంగుల సహకార సంస్థ కార్యాలయంలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య, ఎండీ శైలజ, జీఎం ప్రభంజన్‌రావు

పాత మలక్‌పేట లిటిల్ ఎంజిల్స్ హైస్కూల్‌లో జాతీయజెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, డివిజన్ అధ్యక్షుడు షఫీ, పాఠశాల కరస్పాండెంట్ అమరేందర్‌గౌడ్

మలక్‌పేట : బాప్టిస్టు చర్చివద్ద జాతీయజెండాను ఆవిష్కరించిన అనితాషీబారాణి, మాణిక్యం అబ్రహం తదితరులు


మన్సూరాబాద్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి

బడంగ్‌పేట : లార్డ్స్ స్కూల్‌లో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు

బడంగ్‌పేట : సుభాస్‌చంద్రబోస్ ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్న విద్యార్థులు

మన్సూరాబాద్: చంద్రపురికాలనీలోని బీజేపీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, నాయకులు

మన్సూరాబాద్ : భారతమాత వేషధారణతో ఆకట్టుకున్న చిన్నారి

మలక్‌పేట : జల మండలి సబ్ డివిజన్ కార్యాలయంలో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన డీజీఎం అభిలాష్

మలక్‌పేటలోని వ్యవసాయ మార్కెట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సంఘం చైర్మన్ చేగూరి వెంకటరమణ


హయత్‌నగర్: ఇసుకల లారీల యజమానుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించిన లారీ యజమానుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బూడిద నందారెడ్డి, పాల్గొన్న యజమానులు

మన్సూరాబాద్ : నాగోల్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

హయత్‌నగర్‌లోని అనాథాశ్రమం వద్ద జెండావిష్కరణలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు

హయత్‌నగర్ గాంధీబొమ్మ వద్ద జరిగిన జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు, మున్సిపల్ కార్మికులు

వనస్థలిపురం : జెండా వందనం చేస్తున్న బీఆర్ఎస్ బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు అరవింద్‌రెడ్డి, నాయకులు

వనస్థలిపురం : సాహెబ్‌నగర్ బస్తీదవాఖాన వద్ద జెండా వందనంలో పాల్గొన్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి, తదితరులు

హయత్‌నగర్ జెడ్పీహెచ్ఎస్‌లో జెండా ఆవిష్కరణ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ పార్టీల నాయకులు

చంపాపేట: లింగోజిగూడ డివిజన్ భాగ్యనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ డీ. రాజశేఖర్‌రెడ్డి, తదితరులు

ఎల్బీనగర్ : చైతన్యపురి డివిజన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డి

ఎల్బీనగర్ : హయత్‌నగర్‌లోని జీహెచ్ఎంసీ మూడు సర్కిళ్ల కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఉప కమిషనర్ తిప్పర్తి యాదయ్య

ఎల్బీనగర్ : కొత్తపేటలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాశ్‌గౌడ్, పాల్గొన్న యువచైతన్య యూత్ అసోసియేషన్ సభ్యులు

చంపాపేట : కర్మన్‌ఘాట్‌లో చౌరస్తాలో జాతీయజెండాను ఎగురవేసి జాతీయ గీతం ఆలపిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కందుకూరు : తాసీల్దారు కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న తాసీల్దార్ గోపాల్, ప్రత్యేకాధికారి వెంకట్, ఎంపీడీఓ సరిత, తదితరులు

ఆర్కేపురం : ఆల్ఫోర్స్ విద్యాసంస్థలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న చైర్మన్ నరేందర్‌రెడ్డి, తదితరులు

ఆర్కేపురం: ఎన్టీఆర్‌నగర్‌లో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి

ఆర్కేపురం: సరూర్‌నగర్ డివిజన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్

సైదాబాద్: కరణ్‌బాగ్ కాలనీలో జాతీయ జెండాను ఎగురవేసిన కార్పొరేటర్ అరుణారవీందర్‌రెడ్డి, శ్రీనివాస్ మాల్యాద్రి, కాలనీవాసులు

సైదాబాద్ : సింగరేణికాలనీ చౌరస్తాలో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ యాకుత్‌పురా నియోజకవర్గ ఇన్‌చార్జి సామ సుందర్‌రెడ్డి,మాజీ కార్పొరేటర్ సామ స్వప్న, భాస్కర్‌రెడ్డి

సైదాబాద్ మూడుగుళ్లు అంగన్వాడీ కేంద్రం వద్ద జాతీయ జెండా ఎగురవేసిన మాజీ కార్పొరేటర్ స్వర్ణలతారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్‌ఠాకూర్, శ్రవణ్, వెంకటేశ్ తదితరులు

సైదాబాద్ : ఏపీఎయూ కాలనీలో జాతీయజెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు

ఎల్బీనగర్: దిల్‌సుఖ్‌నగర్ విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అధ్యక్షుడు రవిచారి, సంఘం ప్రతినిధులు

ఆర్కేపురం : శ్రీనిధి పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో జాతీయ నాయకుల వేషధారణలో ఆకట్టుకున్న విద్యార్థులు

సైదాబాద్: కంచన్‌బాగ్ డీఆర్డీవో ఎస్టేట్ మెనేజ్‌మెంట్ యూనిట్ (ఆర్ అండ్ డీ) కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న భద్రత సిబ్బందితో చీఫ్ ఇంజనీర్, ఎస్టేట్ మేనేజర్ డాక్టర్ గౌస్‌మొహిద్దీన్

కందుకూరు ఎంపీడీఓకు ఉత్తమ అవార్డు

కందుకూరు, ఆగస్టు 15 : రంగారెడ్డి జిల్లాలో ఉత్తమ ఎంపీడీఓగా కందుకూరు మండల ఎంపీడీఓ సరిత అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ శశాంక, అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీరపల్లి శంకర్, రాష్ట్ర అర్బన్ డెవలప్‌మెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి చేతుల మీదుగా ఆమె అవార్డు అందుకున్నారు.

రాష్ట్రాభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి

- దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

మలక్‌పేట, ఆగస్టు 15: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 8 నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి రూ.81, 564 కోట్ల పెట్టుబడులు తెచ్చారని రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. గురువారం మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి విదేశాల నుంచి పెద్ద మొత్తంలో పెట్టుబడులు తేవటం రాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా దివ్యాంగులకు వంద రెట్లు బడ్జెట్ కేటాయించటం ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు. దివ్యాంగులకు ఇంటివద్దకే సుపరిపాలన అందించేలా కృషిచేస్తామని తెలిపారు. ఆయన వెంట రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమశాఖ ఎండీ బి.శైలజ, మేనేజర్ ప్రభంజన్‌రావు, సంస్థ ఉద్యోగులు, దివ్యాంగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలి

మలక్‌పేట, ఆగస్టు 15 : రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని మూసారాంబాగ్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మీమధుసూదన్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మూసారాంబాగ్‌లోని శాలివాహన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన, ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. తమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రతియేటా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దవాఖాన ఎండీ డాక్టర్ సతీశ్ తెలిపారు. వందమంది రక్తదానం చేయగా రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్ ఇందిరా, డాక్టర్లు హరిబాబు, అరవింద్, మల్లేశం, భూలోకరావు, జయప్రకాశ్, లక్ష్మీ పాల్గొన్నారు.

మూసారాంబాగ్‌లో రక్తదాతలకు సర్టిఫికెట్లను అందజేస్తున్న శాలివాహన మల్టీ స్పెషాలిటీ దవాఖాన ఎండీ సతీశ్, డైరెక్టర్లు

సైదాబాద్ : హనుమాన్ టెంపుల్ వద్ద రక్తదాన శిబిరంలో పాల్గొన్న సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ కాంతి లాల్ సుభాష్‌పాటిల్, వినయ్‌కిశోర్ యాదవ్

లైంగిక దాడికి పాల్పడిన యువకుడి అరెస్ట్

మన్సూరాబాద్, ఆగస్టు 15: బాలికపై లైంగికదాడికి పాల్పడిన యువకుడిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్ ఏరియాలో ఉంటున్న ఆటో డ్రైవర్ కుమార్తె(13) ఈనెల 7న పోచారం, వంకమామిడి గ్రామంలో ఉంటున్న అమ్మమ్మ ఇంటికి వెళ్లింది. అక్కడ బోనాల జాతరలో డీజే లైటింగ్ పనిచేస్తున్న నల్లగొండ జిల్లా రాజపేటకు చెందిన చందు అలియాస్ పండు(19)తో పరిచయం ఏర్పడింది. మాయమాటలతో బాలికను నమ్మించిన చందు ఈనెల 13న తన స్నేహితుడి గదికి తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. కుమార్తె కనిపించకపోవడంతో ఆమె తండ్రి ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా బుధవారం ఉదయం చందు సదరు బాలికను ఎల్బీనగర్‌లో వదిలి వెళ్లిపోయాడు. చందు తనను బలవంతంగా తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడని సదరు బాలిక తల్లిదండ్రులకు తెలియజేయడంతో.. ఆమె తండ్రి మరోసారి ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఎల్బీనగర్ మెట్రో వద్ద చందును గురువారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

వృద్ధురాలు అదృశ్యం

అనసూయ(ఫైల్)

హయత్‌నగర్, ఆగస్టు 15 : ఇంటి నుంచి వెళ్లిన వృద్ధురాలు అదృశ్యమైన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ కట్టా వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ అంబికా నగర్‌లో ఆవుల అనసూయ(79), కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నది. మతిస్థిమితం సరిగా లేని వృద్ధురాలు బుధవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లి కనిపించకుండా పోయింది. కుటుంబ సభ్యులు బంధువుల ఇంట్లో పెండ్లికి వెళ్లి వచ్చేసరికి అనసూయ కనిపించలేదు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ దొరకలేదు. పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

కట్నంగా ప్లాటు ఇవ్వలేదని వ్యక్తి ఆత్మహత్య

మన్సూరాబాద్, ఆగస్టు 15: పెళ్లి సమయంలో ఇస్తానన్న ప్లాటు ఇవ్వలేదని భార్యతో గొడవపడి ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. నాగోల్, బండ్లగూడలోని రాజీవ్ సహభావన టౌన్‌షిప్‌లో కే. వెంకటేశ్వర్లు (35)తో జ్యోతికి తొమ్మిదేండ్ల క్రితం వివాహమైంది. పెండ్లి సమయంలో అత్తారింటి వారు ప్లాటు ఇస్తామని హామీ ఇచ్చారు. సంవత్సరాలు గడుస్తున్నా ప్లాటు ఇవ్వకపోవడంతో వెంకటేశ్వర్లు తాగి వచ్చి పలుమార్లు భార్యను కొట్టాడు. ప్లాటు ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటానని పలుమార్లు బెదిరించగా.. పెద్దలు సముదాయించారు. బుధవారం రాత్రి మద్యం తాగి వచ్చిన వెంకటేశ్వర్లు ప్లాటు విషయంపై మరోసారి గొడవపడ్డాడు. బాల్కనీలోకి వెళ్లి డోర్ వేసుకున్నాడు. దాంతో భార్య సెక్యూరిటీని పిలిపించి డోర్ ఓపెన్ చేయగా వెంకటేశ్వర్లు కిటికీ గ్రిల్స్‌కు చున్నీతో ఉరి వేసుకుని కనిపించాడు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖానకు తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.